వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 02 డిసెంబర్ 2022

సీఎం ఇడుపులపాయ పర్యటనలో పటిష్ట బందోబస్తు

కడప క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయ పర్యటన నేపథ్యంలో చేపట్టవలసి భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పలు సూచనలు, సలహాలు చేశారు. కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించారు. డా.వైఎస్ఆర్ ఘాట్, హెలీప్యాడ్, గెస్ట్‌హౌస్ తదితర ప్రదేశాల్లో చేపట్టవలసిన భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు.

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలి : ఎమ్మెల్యే

ఓబులవారిపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రతి పేద వాడికి లబ్ధి చేకూరాలనే సదుద్దేశంతో వాలంటరీ వ్యవస్థ ద్వారా నవరత్నాల ద్వారా అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించాలన్నదే లక్ష్యమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని చెన్నరాజుపోడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి లబ్ధిదారుడితో మాట్లాడి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా..? వాలంటరీ వ్యవస్థ పనితీరు తదితర విషయాల గురించి ఆయన తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా అధికారులు చొరవ చూపాలన్నారు. అనంతరం పంచాయతీలో పలువురు వైసీపీ నాయకులు ఎమ్మెల్యే కొరముట్ల, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డికి, వక్ఫ్‌బోర్డు మెంబర్ రఫీలను గజమాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ నాయకులు సీడీ నాగేంద్ర, కృష్ణారెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీలు, సింగిల్‌విండో ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా లేఅవుట్లు

ప్లాట్లు వేసి విక్రయాలు జరిపిన భూమి.

అడా నుంచి రాని అనుమతి
పంచాయతీలో తీర్మానం కాని వైనం
ఇప్పటికే క్రయ విక్రయాలు
కోట్లకు దాటిన క్రయ విక్రయాలు
లే అవుట్ మధ్యలో హై టెన్షన్ విద్యుత్ తీగెలు
లే అవుట్లకు ఎటువంటి అనుమతులు లేవు
ప్రభుత్వ ఆదాయానికి గండి
పట్టించుకోని అధికారులు



లేఅవుట్ మధ్యలో హై టెన్షన్ విద్యుత్ తీగెలు. సర్వే నెం.126,127/1 లో అనుమతులు లేని లేఅవుట్లు

బద్వేలు, డిసెంబరు 01 ప్రభాతవార్త :

బద్వేలులో అక్రమ లేఅవుట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకురావడమే కాకుండా అనుమతులు లేకుండా క్రయ విక్రయాలు జరుపుతూ కోట్లల్లో వ్యాపారాలు సాగిస్తున్నా అధికారులు చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఒక భూమికి లేఅవుట్ వేయాలంటే ఎన్నో అనుమతులు పొందిన తరువాత పంచాయతీలో అన్నీ పరిశీలించాక అప్పుడు అధికారుల నుండి ఆదేశాలు వచ్చాక క్రయ విక్రయాలు జరుపవలసి ఉంటుంది. కానీ బద్వేలు, గోపవరం మండలాల్లో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు చూపిస్తూ లేఅవుట్లు వేసి క్రయ విక్రయాలు జరుపుతున్నారు. దీనికి నిదర్శనమే గోపవరం మండలంలోని గోపవరం గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 126, 127/1 లో దాదాపు 20 ఎకరాలకు పైగా లేఅవుట్లు వేశారు. వ్యవసాయ భూమి క్రింద ఉన్న స్థలాన్ని కన్వర్షన్ కింద మార్చుకునేందుకు మాత్రమే దరఖాస్తు చేసుకొని అనుమతి వచ్చాక అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారు అనుమతి ఇచ్చాక పంచాయతీలో అనుమతి తీసుకొని లేఅవుట్లు వేసి క్రయ విక్రయాలు జరపాలి. కానీ ఈ సర్వే నెంబర్‌లో 20 ఎకరాలకు కేవలం వ్యవసాయ భూమిని కన్వర్షన్ చేసుకొని క్రయ విక్రయాలు జరుపుతూ కోట్లల్లో వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ సర్వే నెంబర్‌లో పూర్తిగా పట్టా భూమినా? లేక బంజరు భూమినా? లేక డికేటీనా? లేక పోరంబోకు భూమినా? లేక స్మశానానికి సంబంధించిన స్థలాలు ఉన్నాయా? అనే వాటిపైన పంచాయతీ నుండి అనుమతులు తీసుకోవలసి ఉన్నప్పటికీ నేరుగా భూమిని కన్వర్షన్ చేయించుకొని అడా అనుమతి లేకుండానే లేఅవుట్లు వేశారు. ప్రస్తుతం ఇప్పటికే పూర్తి స్థాయిలో 10 ఎకరాలకు పైగా క్రయ విక్రయాలు జరపడమేగాక లేఅవుట్లు వేయడంపై పలువురు విమర్శిస్తున్నారు. కృష్ణపట్నం హైవే పైన ఎన్‌హెచ్-67 రహదారి ప్రాంతంలో సెంచురీ ప్లైవుడ్ పరిశ్రమకు దగ్గరలో ఈ లేఅవుట్లు వేయడంతో భవిష్యత్తులో భూమి విలువ పెరుగుతుందని భావించిన లబ్ధిదారులు శరవేగంగా కొనుగోలు చేశారు. కానీ ప్రస్తుత పరిస్థితిలో ఎలాంటి అనుమతులు లేకుండా వేయడాన్ని కొంత మంది అధికారుల కూడా తప్పు పడుతున్నారు. రాజకీయ ఒత్తిళ్ళతో ఏమీ చేయలేక అధికారులు కూడా మౌనంగా ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఈ లేఅవుట్‌లో హై టెన్షన్ విద్యుత్ తీగెలు మధ్యలోనే ఉన్నాయి. వాటిని మార్చడం సాధ్యమయ్యే పని కాదు. కానీ వీటిని పరిశీలించకుండానే అధికారులు ఎలా అనుమతిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో హై టెన్షన్ వైర్ల కింద నివాసాలు ఏర్పాటు చేస్తే ఎలాంటి పరిస్థితి ఏర్పడుతుందో ఊహించడమే కష్టతరం. హై టెన్షన్ విద్యుత్ వైర్లకు ఇన్ని అడుగులలో ఎలాంటి వస్తువు ఉన్నా ఆకర్షించే శక్తి ఉంటుందని తెలిసి కూడా అధికారులు పరిశీలించకుండానే ఏ విధంగా అనుమతులు వస్తాయని పలువురు మండి పడుతున్నారు. లే అవుట్లు వేశాక లక్షలు పెట్టి లబ్ధిదారులు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో పట్టణం పెరిగాక విద్యుత్ వైర్ల కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం సాధ్యమయ్యే పనా? అంటున్నారు. అంతే కాకుండా ప్రమాదం అని తెలిసినా కూడా అధికారులు అనుమతి ఇస్తారా? అనుమతి ఇస్తే ఎలాంటి సూచనలు పాటించవలసి ఉంటుందో అనేది అయోమయ పరిస్థితి ఏర్పడింది. అనుమతులకు పంచాయతీ నుంచి అడాతో పాటు, ఇతర శాఖలకు కూడా చెల్లించాల్సిన నిధులను కూడా ఎగనామం పెట్టే పరిస్థితి ఉన్నట్లు కనపడుతుంది. పూర్తి స్థాయిలో అనుమతులు వచ్చాకే నిర్మాణాలు చేపట్టాల్సిన పరిస్థితి ఉంటుంది. కానీ బద్వేలులో రాజకీయ నాయకుల అండదండలతో ఇష్టానుసారంగా వెంచర్లు వేసి లబ్ధిదారులకు శఠగోపం పెడితే భవిష్యత్తులో వాటి వల్ల కలిగే ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోకుండా వదిలేస్తే జవాబుదారీగా ఎవరు ఉంటారని ప్రశ్నిస్తున్నారు. ఎవరికైనా సొంత ఇల్లు కట్టుకునేందుకు స్థలం కొనుగోలు చేయడం ఆనవాయితీ. కానీ లక్షలు పెట్టాక ఇబ్బందులు కలిగే స్థలాలు తీసుకున్నాక అప్పుడు ఎవరు సమాధానం చెబుతారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకొని లబ్ధిదారులకు, స్థలాలు కొనుగోలు చేసే ప్రజలకు సరైన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

మంచి ప్రభుత్వాలు ఏర్పడడంలో ఓటర్లు పాత్ర కీలకం

-కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్‌కుమార్, జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.డిసెంబర్ 01 ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్రంలో ప్రత్యేక ఓటర్లు సవరణ 2023 ను ఎలాంటి తప్పులు లేని స్వచ్ఛమైన జాబితా రూపొందించాలని భారత ఎన్నికల సంఘం అధికారి రాజీవ్‌కుమార్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. గురువారం సాయంత్రం డిల్లీ నుంచి రాష్ట్రంలో చేపట్టిన ప్రత్యేక ఓటర్లు సవరణ 2023 జాబితా రూపకల్పన పై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా, జిల్లా కలెక్టర్‌లతో ఆయన ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఒక మంచి ప్రజా స్వామ్య ప్రభుత్వం ఏర్పడటంలో ఓటర్లు కీలక పాత్ర వహిస్తారు. తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్లు జాబితా రూపొందించడం వల్ల ఒక ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న 2023 ప్రత్యేక ఓటర్లు సవరణపై ప్రత్యేక దృష్టిసారించి ఎలాంటి తప్పులు లేకుండా జాబితాను రూపొందించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా 18-19 సంవత్సరాల యువ ఓటర్లు నమోదు, గత ఎలక్టోరల్ రోల్ మరియు ప్రస్తుత ఎలక్టోరల్ రోల్ డేటా విశ్లేషణ, ఓటర్ నమోదు జాబితా ఫారం 6, 6ఏ, 7 మరియు 8 ల ప్రగతి ఓటరుకు ఆధార్ లింకేజ్ నమోదు ఓటరు చైతన్య అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలపై కలెక్టర్‌లతో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ మండలాలలో ప్రత్యేక ఓటర్లు సవరణ 2023 ప్రగతిపై ప్రతివారం సమీక్ష చేసి తప్పులు లేని జాబితాను రూపొందించాలని సూచించారు. అలాగే ఈఆర్‌వో సెట్ పెండింగ్ దరఖాస్తులు ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలన్నారు. కళాశాలల యాజమాన్యం, ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించి యువత అందరూ ఓటర్లుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 2023 ప్రత్యేక ఓటర్లు సవరణ జాబితా రూపకల్పనలో పెండింగ్ అంశాలపై దృష్టి పెట్టి వాటిన్నిటిని పక్కాగా పరిష్కరించాలని పేర్కొన్నారు.

పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లో రీసర్వే త్వరగా పూర్తి చేయండి

-అధికారులును ఆదేశించిన సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జి.సాయిప్రసాద్

రాయచోటి.డిసెంబర్ 01 ప్రభాతవార్త

జిల్లాలో ఇంకా పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లో రీసర్వే త్వరగా పూర్తి చేయాలని అధికారులను సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుంచి సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం కార్యచరణ అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జేసిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ మాట్లాడుతూ రీసర్వే పూర్తి అయిన గ్రామాలలో జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం కింద భూ హక్కు పత్రాలను పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు వేల గ్రామాలలో రీసర్వే పూర్తయిన గ్రామాలలో పట్టాదార్ డీడ్, ఫోటో అప్లోడ్ తదితర పెండింగ్ ఉన్న ప్రక్రియలు అన్ని కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. నోటీసులు జాగ్రత్తగా ఇవ్వాలని అధికారులను సూచించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 10వ తేదీలోగా ఏదో ఒక రోజు తహశీల్దార్ లకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్‌లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గిరీషా పిఎస్, జేసి తమీమ్ అన్సారియా, భూములు సర్వే విభాగం సహాయ సంచాలకులు జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు

ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

కడప కార్పొరేషన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందనని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. గురువారం నగరంలోని 11 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ శ్రమతి కె. శ్రీలలిత, డివిజన్ ఇంచార్జ్ కె. భాస్కర్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ కాలనీ సచివాలయం- 2 పరిధిలోని మృత్యుంజయ కుంట, శివాలయం వీధి, భాగ్యనగర్ కాలనీ, జయనగర్ వీధులలో ని పలు ప్రాంతాలలో పర్యటన. 67వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 11వ డివిజన్ కార్పొరేటర్ కె. శ్రీలలిత, డివిజన్ ఇంచార్జ్ కె. భాస్కర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, మున్సిపల్ ఈ.ఈ. కరీముల్లా, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, టి. శివశంకర్, దాసరి శివ, రమణ, పసుపులేటి మనోహర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ బంగారు నాగయ్య, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దదర్గా ఉరుసు మహోత్సవాలను విజయవంతం చేయండి

6 నుండి 12 వరకు ఉరుసు ఉత్సవాలు - కలెక్టర్ విజయ్ రామరాజు

కడప కార్పొరేషన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

మత సామరస్యానికి ప్రతీకగా విరాజిల్లుతున్న కడప అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) ఉరుసు మహోత్సవాలను.. సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి.. విజయవంతం చేయాలని.. దర్గా కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డ్ మీ టింగ్ హాల్ నందు అమీన్ పీర్ దర్గా ఊరుసు ఉత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులు, దర్గా కమిటీ సభ్యులతో కలసి కలెక్టర్ విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జేసీ సాయి కాంత్ వర్మ, నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య సాయిప్రవీణ్ చంద్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రాజు హాజరయ్యారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలను గతంలో కంటే ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వం తు సహకారం అందించాలన్నారు. మత సామరస్యానికి ప్రతీక అయిన అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలను కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా ఎలాంటి లోటు పాట్లు లేకుండా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఉత్సవాలు పూర్తయినంత వరకు ప్రత్యేక పారిశుధ్య పనులను చేపట్టాలని.. నగర పాలక కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్‌ను ఆదేశించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన గట్టి బందోబస్తుతో పాటు నిర్దే శించిన ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సంభందితులతో అన్నారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బంది తో పాటు ,మహిళా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో ధర్మచంద్రా రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డీఈఓ దేవరాజ్, డి ఎంహెచ్ఓ నాగరాజు, జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ అధికారి కృష్ణకిషోర్, దర్గా కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి.డిసెంబర్ 01 ప్రభాతవార్త

అర్హులందరికి సంక్షేమ పథకాలు అమలు లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి మున్సిపాలిటి బోస్‌నగర్ 3 సచివాలయం పరిధిలోని 25వ వార్డులో శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. బోస్ నగర్‌లోని హెచ్ఎం డిగ్రీ కళాశాల, రెయిన్‌బో స్కూల్ పలు వీధులలో ఇంటింటికి తిరుగుతూ సమస్యలుపై ఆరాదీస్తూ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశబెట్టిన నగదు బదిలీ పథకాలు సంచలనంగా మారాయని నియోజకవర్గ ప్రజలు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఫయాజ్‌బాష, ఫయాజుర్‌రెహమాన్, రియాజ్, పిఆర్‌టియు రాష్ట్ర గౌరవాధ్యక్షులు శ్రీనివాసరాజు, హబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్, జిన్నా షరీఫ్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమరవాణాలపై జులుంవిధించిన జిల్లా పోలీస్ యంత్రాంగం

-ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలమేరకు మెరుపుదాడులు నిర్వహించిన పోలీస్ యంత్రాంగం

రాయచోటి.డిసెంబర్ 01 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలమేరకు పోలీస్ యంత్రాంగం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎర్రచందనం అక్రమరాణా చేయే గ్రామాలుగా గుర్తించబడిన గ్రామాలలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సంచరిస్తూ అట్టి గ్రామాలలో నివసిస్తున్న 11 మంది ఎర్ర చందన స్మగ్లర్‌లను మరియు 174 మంది కూలీలను చెక్ చేసి వారి జీవన విధానాలు మరియు ప్రస్తుతం వారు చేయు పనులు గురించి ఆరాతీసి మరలా ఎర్ర చందన అక్రమ రవాణా చేయకుండా సమాజంలో గౌరవ ప్రదమంగా జీవించాలని వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం, నాటుసారా అక్రమ రవాణా విక్రయాలకు పాల్పడుతున్న వారిపై పోలీస్‌లు ఎస్ఇబి వారు రైడ్ చేసి సంయుక్తంగా 67 కేసులు నమోదు చేసి 77 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 216 లీటర్‌ల నాటు సారా మరియు 360 మద్యం ప్యాకెట్స్‌ను స్వాదీనం చేసుకున్నారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న వారిపై పోలీస్‌లు రైడ్ చేసి 38 కేసులు, 187 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 3,72,180 రూపాయల నగదును స్వాదీనం చేసుకున్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారిపై నిబంధనలు అతిక్రమించిన వారిపై 14874 కేసులు నమోదు చేసి 2,880,349 రూపాయల ఈ-చలానాగా విధించారు. నిషేదిత పొగాకు ఉత్పత్తులపై జరిపిన దాడులలో భాగంగా 5 కేసులు, 5 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 2867 విలువగల 360 ప్యాకెట్స్‌ను స్వాదీనం చేసుకున్నారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై డ్రింక్ అండ్ డ్రైవ్ కేసు నందు 49 కేసులు నమోదు చేయబడ్డాయి. ఎర్రచందన, నాటుసారా, ఇసుక అక్రమరవాణా చేస్తున్నవారిని పేకాట ఆడుతున్నారని, కోడి పందేలు ఆడుతున్నారని అనుమానం ఉన్న వారిపై 276 కేసులు నమోదు చేసి 416 మందిని బౌండోవర్ చేశారు. దిశా యాప్ అక్టోబర్ నెలలో 5243 డౌన్లోడ్ చేసినవారు జిల్లా వ్యాప్తంగా మహిళలపై దాడులు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిపై నిఘా ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలలో దిశా మొబైల్ వాహనాలతో గస్తీ ముమ్మరం చేశారు. నవంబర్ నెలలో 130 పిటీషన్‌లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు స్పందన కార్యక్రమంలో స్వీకరించి వారికి చట్ట పరిధిలో న్యాయం చేయడం జరిగింది.

అంతర్‌రాష్ట్ర గజదొంగ అరెస్ట్

- రూ.10లక్షలు విలువ చేసే 9 తులాలు బంగారు నగలు, 3 మోటారు సైకిళ్లు, ఒక కారు స్వాధీనం
- విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త:

తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో మొత్తం 25 కేసుల్లో ముద్దాయిగా ఉన్న చత్తీష్‌గడ్‌కు చెందిన నాగిరెడ్డి అలియాస్ మల్లెపూల నాగిరెడ్డిని అరెస్టు చేసి అతని నుంచి రూ. 10లక్షలు విలువ చేసే 9 తులాలు బంగారు నగలు, 3 మోటారు సైకిళ్లు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు కాన్ఫరెన్స్ హాలులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 16 కేసుల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న నిందితుడు చిన్న తనం నుంచే దొంగతనాలు మొదలు పెట్టి వరస దొంగతనాలకు పాల్పడుతుండే వాడన్నారు. ఛత్తీస్‌గడ్ నుంచి గుత్తికి వచ్చి హోటళ్లలో, దాబాల్లో ఉంటూ దొంగతనాలకు పాల్పడే వాడన్నారు. తాళాలు వేసిన ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసులు ప్రవేశపెట్టిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం సేవలు వినియోగించుకొని ఇలాంటి దొంగల భారి నుంచి తమ ఇంటిలోని బంగారు, నగదు, వస్తువులను కాపాడుకోవాలని తెలిపారు. కరుడు గట్టిన అంతర్ రాష్ట్ర గజ దొంగ నాగిరెడ్డిని అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో కొండాపురం సీఐ సుదర్శన్ ప్రసాద్, కడప తాలూకా ఎస్సై తాహిర్ హుసేన్, కలమల్ల ఎస్సై శివప్రసాద్, కొండాపురం ఎస్సై సత్యనారాయణ, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు అందజేశారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

దువ్వూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎడమడక గ్రామ సమీపంలో గురువారం కర్నూలు జిల్లా చాగలమర్రికి చెందిన నెమళ్లదిన్నె నూర్‌బాషా(43) అనే వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. చాగలమర్రి మండలం భవానీనగర్‌కు చెందిన నూర్‌బాషా మద్యానికి బానసయ్యాడు. తరచూ ఈ విషయంపై భార్యభర్తల మధ్య గొడవలు జరిగేవి. దీంతో మద్యానికి డబ్బులు లేకపోవడంతో మనస్తాపం చెంది గురువారం ఉదయం ఎడమడక సరిహద్దులో గల వేప చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు. మృతుడు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై గురుశేఖర్‌రెడ్డి తెలిపారు.

ప్రాణహాని ఉంది రక్షణ కల్పించాలని వినతి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

పొలం కాజేయాలన్న అక్కసతో ప్రత్యర్థులు చంపేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితులు గురువారం డిఎస్పి శ్రీనివాసరావుకు మొరపెట్టుకొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు బి.కొత్తకోట బిసి కాలనీకి చెందిన క్రిష్ణమూర్తికి సర్వే నెంబర్ 234-2లో 3.20ఎకరాల వ్యవసాయపొలం ఉంది. ఇతని పొలం చుట్టుపక్కల ప్రాంతానికి చెందిన రాయపు నారాయణరెడ్డి, క్రిష్ణమూర్తి పొలాన్ని కూడా తన పొలంలో కలుపుకోవాలని నారాయణరెడ్డి అతని కుమారుడు గోపి నాథ్‌రెడ్డి క్రిష్ణమూర్తిపై ఒత్తిడి తెచ్చి పొలం అమ్మాలని వేధిస్తున్నారని పేర్కొన్నాడు. దీనికి క్రిష్ణమూర్తి నిరాకరించడంతో తరచూ ఘర్షణలు జరిగేవి. ఈ క్రమంలో నవంబర్ 26న ఉదయం తన పొలంలో పనులు చేసుకొంటుండగా నారాయణరెడ్డి, గోపినాథ్‌రెడ్డి, బంధువులు భాస్కర్‌రెడ్డి, నాగరాజురెడ్డి ఘర్షణకు దిగారు. సమాచారం తెలుసుకొన్న క్రిష్ణమూర్తి కుమారుడు సాయిప్రసాద్ పొలం వద్దకు వెళ్ళి రక్తపు మడుగులోపడి ఉన్న తన తండ్రిని చూసి బి.కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే ప్రత్యర్ నుంచి తనకు ప్రాణహాని ఉందని పోలీసులు తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని డిఎస్పిని ఆశ్రయించాడు. స్పందించిన డిఎస్పి వెంటనే సిఐ శివాంజ నేయులకు ఫోన్ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆంజినేయులు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మదనపల్లె మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం ఎయిడ్స్ డే దినోత్సవాన్ని పురష్కరించుకొని మదనపల్లె జిల్లా ఆసు పత్రి నందు ఆర్ఆర్ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆనుబందంతో కార్యక్రమం నిర్వహించారు. అసుపత్రి నుంచి బెంగుళూరు బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎయిడ్స్‌ను తరిమి కొట్టేందుకు ప్రభుత్వం ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ర్యాలీలో ఆర్ఎంఓ డాక్టర్ దివాకర్, మెడికల్ ఆఫీసర్, నర్సులు, ఐసిటిసి, టీబి ఉద్యోగులు, పీడి జయన్న, పిఎం పురు షోత్తం, పల్లవి, జనచేతన పిడి దేవదానం, వెంకటేష్, టిబి యూనిట్ ప్రభాకర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం నిమ్మనపల్లె మండలంలో చోటు చేసుకొంది. బాధితుని కథనం మేరకు పిట్టావాండ్ల పల్లెకు చెందిన వెంకటరమణ(45) బండల కొట్టుకుని జీవినం సాగించేవాడు. సొంత పనుల నిమిత్తం పిట్టావాండ్లపల్లె నుంచి మదనపల్లెకు ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. అయితే మార్గమద్యంలో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో గమనించిన స్థానికులు 108లో బాధితున్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు.

మెస్‌వర్కర్‌కు పూర్వ విద్యార్థి చేయూత

మదనపల్లెక్రైం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

మెస్‌లో పనిచేసే వర్కర్‌కి నవోదయ పూర్వ విద్యార్థి చేయూత గురువారం అందించారు. తాము చదువుకొన్న జవహార్ నవోదయ విద్యాలయం చిత్తూరు లోని కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసే వారిని మర్చిపోకూడదని ప్రతి విద్యార్థి తమవంతు సాయం చేయానలి బుక్కే జనార్ధన్ పిలుపునిచ్చారు. ఈనెల 4న జరిగే చిత్తూరు పూర్వపు విద్యార్థుల కలయికను విజయవంతం చేయాలని అదేరోజు గులాజబి అక్కకు ప్రతి ఒక్కరూ తమరికి తోసిన సాయం అందజేయాలని బక్కే జనార్ధన్, పూర్వపు విద్యార్థిని దనంజయ్ పిలుపు నిచ్చారు.

శబరిమలైకు బయలుదేరిన అయ్యప్పభక్తులు

రామసముద్రం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

రామసముద్రం మండల కేంద్రం నుండి శబరిమలైకు బయలుదేరి అయ్యప్ప స్వాములు స్థానిక కోదండ రామస్వామి ఆలయం నందు స్వాములు దాదాపు 41రోజల నుంచి స్వామిదీక్షలో ఉండి అయ్యప్పస్వాములు భజనలు చేస్తూ ఎంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్వాములు ఇరుముడిలు కట్టుకొని శబరి మలై యాత్రకు స్వాములు భయలుదేరి వెళ్ళారు. ఇందులో గురుస్వామి గొల్లపల్లె వాలెప్ప, పార్లపల్లె సుబ్రమణ్యం, పి.నారాయణప్ప, పి.ప్రకాష్, శ్రీనివాసులు, సురేష్, గందోడి రామ్మూర్తి,పి.జనార్ధన్, కిరణ్‌కుమార్, భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

రామసముద్రం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

రామసముద్రం మండల కేంద్రంలో ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్, సత్యనారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుంచి కళాశాల విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వల్ల జీవితాన్ని నాశనం చేసుకోవద్దు : డాక్టర్ ప్రసాద్

పెండ్లిమర్రి, డిసెంబరు 1, ప్రభాతవార్త:

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. డా.ప్రసాద్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల జాగ్రత్త వహించి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని చికిత్స కంటే నివారణ ముఖ్యమని వారు తెలిపారు. వద్దు.. ఎయిడ్స్ వద్దు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సుజాత, డా.సమీరా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

5న జరిగే ఏఎన్ఎం కౌన్సెలింగ్ వాయిదా వేయాలి

కడప కార్పొరేషన్,

డిసెంబరు 1, ప్రభాతవార్త:

ఈనెల 5వ తేదీన ఏఎన్ఎంలకు జరగనున్న కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలని ఎన్జీవో నాయకులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నాగరాజుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవో అధ్యక్షులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఏఎన్ ఎంలు కోరిన విధంగా కోర్టు నుంచి తీర్పు వచ్చిన అనంతరం కౌన్సెలింగ్ జరపాలని కోరినట్లు తెలిపారు. ప్రస్తుతానికి వాయిదా వేయాలని కోరినట్లు చెప్పారు. రెగ్యులర్ ఏఎన్ఎంలకు కాంట్రాక్టులో పనిచేసిన సర్వీస్ కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్జీవో నాయకులు తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, బాల పుల్లయ్య పాల్గొన్నారు.

రేడియో మాస్‌రీచ్‌తో సామాజికమార్పు

అడిషనల్ డైరెక్టర్ జనరల్ పద్మనాభరావు

కురబలకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

రేడియో మాస్‌రీచ్‌తో సామాజిక మార్పు తీసుకు రావచ్చునని ఢిల్లీ దూరదర్శన్ విశ్రాంత్ అడిషనల్ డైరెక్టర్‌జనరల్ రేవూరు పద్మనాభరావు తెలిపారు. గురువారం అన్నమయ్య జిల్లా మదనపల్లెకు సమీపాన ఉన్న అంగళ్ళువద్ద మిట్స్ కళాశాలలో స్కిల్స్ మీడెడ్ ఫర్ రేడియో జాకీయింగ్ అండ్ కంటెంట్ క్రియోషన్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రేడియో జాకీయింగ్ ఆసక్తకరమైన కెరీర్ అని అది కనిపించని ఎంటైనర్ కాదన్నారు. ప్రజల జీవితాలను మార్చడానికి ఉపయోగించవచ్చునన్నారు. ఆర్‌జే వాయిస్‌ను తప్పా మరేమి ఉపయోగించకుండా కనెక్ట్ అయ్యే సాధారణమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్, కోఆర్డినేటర్ సతీష్, విజయమ్మ, డాక్టర్ సమీన, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన జడ్పిటిసి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్‌లు

కురబలకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కురబలకోట జడ్పిటిసి బైసాని జ్యోతి, అంగళ్ళు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్ ఉమాపతిరెడ్డిలు మదనపల్లె హెలిప్యాడ్ వద్ద కలిశారు. సిఎం మదనపల్లెలో జరిగిన విద్యాదీవెన సభకు విచ్చేసిన సందర్భంగా వారు కలిశారు. సిఎంను పలకరించి పుష్పగుచ్చాలు అందజేశారు.ఈ సందర్భంగా నవరత్నాల అమలులో బాగా అమలవుతున్నాయని ఆయన ఈ సందర్భంగా సిఎంకు తెలియజేశారు. అనంతరం శాలువలతో సన్మానించారు.

నేడు ఇదేమి ఖర్మ కార్యక్రమం

రామసముద్రం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ టిడిపి చేపట్టిన ఇదేమి ఖర్మ అన్న కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు టిడిపి మదనపల్లె నియోజకవర్గ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని నారిగానిపల్లెలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ పాల్గొంటారని తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కిషోర్‌కుమార్‌రెడ్డి

కలికిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

మండలంలోని తాటిగుంటపల్లె పంచాయితీ కొత్తపల్లెకు చెందిన టిడిపి నాయకులు నారెం కుమార్‌రెడ్డి కుటుంబాన్ని గురువారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి పరామర్శించారు. బుధవారం రాత్రి టిడిపి నాయకులు కుమార్‌రెడ్డి తల్లి అలివేలమ్మ(90)అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకొన్న కిషోర్ కుమార్‌రెడ్డి కొత్తపల్లె గ్రామానికి మెళ్ళి అలి వేలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్తానిక టిడిపి నాయకులు శేఖర్, ప్రసాద్, మండల టిడిపి నాయకులు వాటర్‌షెడ్ రవి పలువురు పాల్గొన్నారు.

నేడు కలికిరికి మాజీ సిఎం కిరణ్‌రాక

కలికిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం సొంతమండలమైన కలికిరికి విచ్చేస్తున్నట్లు మాజీ సిఎం పిఎ క్రిష్ణప్ప తెలిపారు. శుక్రవారం మాజీ సిఎం బెంగుళూరు నుంచి బయలుదేరి 2గంటలకు చీకలుబైలు చెక్ పోస్టు వద్దకు చేరుకొంటారన్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో కలికిరి ఆర్ఆర్‌బి అతిది గృహానికి చేరుకొంటారు. అదేరోజు రాత్రి పీలేరులో జరిగే ఓ వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి అర్‌అండ్‌బి అతిధిగృహంకు చేరుకొని బసచేస్తారు. శనివారం గుర్రంకొండ మండలంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని అక్కడ నుంచి నేరుగా బెంగుళూరు వెలుతారని పిఏ క్రిష్ణప్ప తెలిపారు.

గొందిపల్లెలో పొలంబడి

పెండ్లిమర్రి, డిసెంబరు 1, ప్రభాతవార్త:

మండలంలోని గొందిపల్లె గ్రామంలో గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్తమ యాజమాన్య పద్ధతుల ద్వారా రైతు లు సాగు చేసే ముఖ్య ఉద్దేశమని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు తెలిపారు. రైతులు అధిక దిగుబడి వచ్చేలా వాటికి గిట్టుబాటు ధర కల్పించేలా ఈ ప్రాజెక్టు కింద కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్బారావు, రమణారెడ్డి, నాగరాజ, ఆత్మ పీడీ విజయలక్ష్మి, డీపీవో పద్మలత, వ్యవసాయ అధికారులు పద్మజ, నాగభూషణం, బ్లెస్సీ, శాస్త్రవేత్తలు వీరయ్య, మురళీకృష్ణ, ఏఈవో, ఆర్‌బీకే సిబ్బంది, సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా ఛైర్మన్ రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

డ్రిప్ పరికరాలు పంపిణీ

దువ్వూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మూడిండ్లపల్లె గ్రామంలో గురువారం ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా సబ్సిడీపై డ్రిప్ పరికరాలు రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిఎపారు. గ్రామానికి చెందిన రాజగోపాల్‌రెడ్డి, పవన్‌కుమార్ అనే వ్యక్తులకు పరికరాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బోరు కలిగి నీటి సౌకర్యం ఉన్న రైతులకు సబ్సిడీపై డ్రిప్ స్ప్రింకర్ పరికరాలు అందజేస్తామన్నారు. రైతులు ఆర్‌బీకేల ద్వారా దరఖాస్తు చేసుకున్న 20రోజులకే పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. కావాలను కునేవారు రైతు భరోసాలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో సిద్దారెడ్డి, చరణ్, రైతులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

దువ్వూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండు వరకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. డా.సమీరా మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబరు 1న ఎయిడ్స్ దినం నిర్వహిస్తున్నారని అందులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అందరూ సమానంగా ఉండాలని ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల పట్ల ఆదరాభిమానాలు చూపించాలన్నారు. ఇది అంటు వ్యాధి కాదని రక్తమార్పిడి, లైంగిక చర్యల వల్ల వస్తుందన్నారు. ఎయిడ్స్ వ్యాధికి మందులు లేవని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. కార్యక్రమంలో డా.ప్రభావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు పులివెందుల విద్యార్థి ఎంపిక

పులివెందుల, డిసెంబరు 1, ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు పులివెందుల విద్యార్థి ఎం.అక్షిత్‌రెడ్డి ఎంపికయ్యారు. ఇతను నారాయణ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఇతను వైఎస్ఆర్ క్రికెట్ అకాడమీలో ప్రత్యేక శిక్షణ పొందారు. బ్యాట్స్‌మెన్, ఆఫ్‌స్పిన్నర్‌గా ప్రతిభ కనపరిచి కడపలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎస్జీఎఫ్ఐ అండర్-14 క్రికెట్ పోటీల్లో పాల్గొని సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఇతను ఎంపిక పట్ల క్రికెట్ అకాడమీ ఛైర్మన్ వై.వెంకటేశ్వర్‌రెడ్డి, వైఎస్ఆర్ క్రికెట్ అకా డమీ కోచ్ షరీఫ్ పఠాన్, పీఆర్ఎల్ బస్సు యజమాని ప్రభాకర్‌రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష తగదు

లింగాలలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

పులివెందుల, డిసెంబరు 1,

ప్రభాతవార్త :

ప్రపంచంలో అసంఖ్యాకమైన ప్రజల ప్రాణాలను హరించిన, ప్రమాదకర ఎయిడ్స్ మహమ్మారిని తుదముట్టించేదాకా, మనందరం విశ్రమించకుండా పోరాడాలని, హెచ్ఐవి వైరస్ విశృంఖల లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, తల్లి నుండి బిడ్డకు గర్భస్థ దశలో సంక్రమిస్తుందని, అది అంటు వ్యాధి కాదని, ఈ వ్యాధి సోకిన వారి పట్ల వివక్ష చూపకుండా, సానుభూతిని, మానవతా దృక్పథాన్ని ప్రదర్శించి ఆదుకోవాలని లింగాల ఆసుపత్రి వైద్యాధికారిణి సుభాషిణి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని లింగాల మండల కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వైద్య సిబ్బంది, ఎగువ లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం, డిప్యూటి పారా మెడికల్ అధికారి రమణారెడ్డి, వికలాంగుల విద్యా సహాయకులు ఇ.రఘునాథరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీ జయచంద్రారెడ్డి, ఆసుపత్రి వైద్య సిబ్బంది కుసుమకుమారి, హాషియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

కొండాపురం, డిసెంబరు 1,

ప్రభాతవార్త :

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని ఈనెల 9 నుండి 13వరకు ఐదు రోజుల పాటు కన్యతీర్థం నుండి కడప కలెక్టరేట్ వరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని అఖిలపక్షం నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం గోడపత్రాలు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వలన లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాయో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు మండల టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, టీడీపీ మండల నాయకులు బాబు, రైతు సంఘం మండల నాయకులు ప్రభాకర్‌రావు, సుబ్బారెడ్డి, రామాంజనేయులు, పాపన్న, దస్తగిరి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మానవహారం

కొండాపురం, డిసెంబరు 1,

ప్రభాతవార్త :

కొండాపురం మండల కేంద్రంలో గురువారం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి.సుజాత ఆధ్వర్యంలో శ్రీ శివసాయి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కిషోర్‌కుమార్‌రెడ్డి సహకారంతో హైస్కూల్ విద్యార్థులు పురవీధులలో నినాదాలు చేశారు. హెచ్ఐవి గురించి తెలుసుకో, అపోహలు తొలగించుకో, విచ్చలవిడి శృంగారం హెచ్ఐవికి శ్రీకారం అంటూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎద్దుల సాంబశివారెడ్డి, ఎంపీహెచ్ ఈవోలు ధనలక్ష్మి, బాలనరసింహులు, పీహెచ్ఎన్ కళావతి, ఆరోగ్య కార్యకర్తలు, సీహెచ్‌వోలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో ర్యాలీ

ఒంటిమిట్ట, డిసెంబర్1, ప్రతవార్త:

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగాగురువారం ఉదయ ం మండల వైద్య సిబ్బంది గ్రామాంలో ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాదికారి డాక్టర్ హిమ స్వేతా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిబ్బంది పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగరాజు, సూపర్‌వైజర్ మహబూబ్‌బాషా, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

మామిడి పంటలలో సస్యరక్షణపై శిక్షణ కార్యక్రమం

కడప, డిసెంబర్ 01 ప్రభాతవార్త

రైతులకు శిక్షణ ఇస్తున్న ఉద్యానశాఖాధికారి జయ భరత్ రెడ్డి

మండల పరిధిలోని జ్యోతి పొన్నవోలు వంతాటిపల్లి గ్రామాలలో మామిడి రైతులకు గురువారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి మామిడి పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తల పైన చీడపీడలు, తెగుళ్లపైన మామిడి పంట రైతులకు తోటపడి ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన శాఖ అధికారి జయ భరత్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ మొదటి వారం నుండి మామిడి పంటలలో పూత మొదలు అవుతుందన్నారు కావున మామిడి రైతులు ప్రతి ఒక్కరూ మల్టీకే 10 గ్రాములు లీటరు నీటికి మరియు రెండు గ్రాముల బోరాన్ రెండు గ్రాముల జింకు సల్ఫేట్ పిచికారి చేస్తే తోట మొత్తం ఒకేసారి వచ్చే అవకాశం ఉందన్నారు అలాగే పచ్చి పూత దశలో తేన మాచు పురుగు తామర పురుగులు బూడిద తెగుళ్లు పక్షి కన్ను తెగుళ్లు సోకే అవకాశం ఉందని రైతులకు తెలియజేశారు వాటి నివారణకు మోనోసోటోఫాస్1.6 మిల్లీలీటరు ఒక లీటర్ నీటికి లేదా ఇమిడో క్లోరోసిడ్0.4 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు ఉద్యాన సహాయకులు ప్రేమ సందీప్ శ్రీనాథ్ మరియు ప్రేమ్ పాల్గొన్నారు.

స్వాగతం పలికిన వైకాపా నేత ఐస్‌క్రీం రవి

కడప కార్పొరేషన్, డిసెంబరు 1, ప్రభాతవార్త:

తిరుమల వేంకన్న స్వామి పాదాల చెంత నుంచి శ్రీశైలం మల్లన్న చెంత వరకు కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి చేస్తున్న పాదయాత్ర కడప చేరుకున్నదని 23వ డివిజన్ ఇన్‌ఛార్జి ఐస్‌క్రీం రవి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బాకరాపేట వద్ద ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి ఐస్‌క్రీం రవి పూలమాల వేసి స్వాగతం పలికారు. పెద్దఎత్తున బాణాసంచా పేల్చా రు. ఎమ్మెల్యేతో కలిసి ఐస్‌క్రీం రవి మహిళలు, కార్యకర్తలు, అనుచరులు పాదయాత్ర గా రెండు కి.మీ వరకు వెళ్లారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వైకాపా కార్యకర్త కీ.శే.ప్రసాద్‌రెడ్డి మొక్కును తీర్చడం కోసం మండుటెండను సైతం లెక్క చేయకుండా ఉదయం సాయంత్రంవేళ చలిలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తిరుమల నుంచి శ్రీశైలంకు పాదయాత్ర చేయడం గొప్ప విషయమన్నారు. ఎమ్మె ల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తు న్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు టి.వెంకట సుబ్బమ్మ, తులసమ్మ, శివమ్మ, మల్లి, లక్ష్మీనారాయణ, సుబ్బరాయుడు, సాంసన్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాదిగ్రస్తులపై వివక్షతచూపకండి

పెద్దమండ్యం డిసెంబర్ 1

ప్రభాతవార్త

ఎయిడ్స్వ్యాది గ్రస్తులపై ప్రజలు వివక్షత చేపరాదని వారిని ఆదరించి సహాయం అందించాలని కలిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమరేంద్రకుమార్ అన్నారు. గురువారం ఎయిడ్స్ దినం సందర్భంగా మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాది అంటువ్యాది కాదని, తాకినా, గాలిపీల్చినా వ్యాదిప్రభలదని వ్యాదులు కొనితెచ్చుకోకుండా అప్రమత్తంగా మెలగాలన్నారు. ఈ వ్యాదిపై కళాశాల, ఎన్ఎస్ఎస్ విదా ర్థులు పుర వీధులగుండా తిరుగుతూ అవగాహనా ర్యాలీనిర్వహించారు.ప్రతిఒక్కరూ వ్యాదిని వారణ చర్యలు చేపట్టాలని వ్యాదికి మందులేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆద్యాపకులు రవీంద్ర, ముస్తఫా, శ్రీనివాసులు, దావీద్, చిన్నా మరియు కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్‌గురుమూర్తి, శివయ్య, రెడ్డిరాణి, క్రిష్ణవేణి ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

బోనమల దళితుల సమస్యలను పరిష్కరించాలి

-డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

చిన్నమండెం.డిసెంబర్ 01 ప్రభాతవార్త

మండలంలోని బోనమల దళితవాడ ప్రజలు ఎదుర్కొంటున్న

న్యాయసేవాసదన్‌లో ప్రపంచ్ ఎయిడ్స్ దినోత్సవం

కడప లీగల్, డిసెంబరు 1, ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ్ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ దినోత్సవం థీమ్ రాక్ ది రిబ్బన్ ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల పట్ల స్నేహపూర్వకంగా ఉండాలని తెలిపారు. అనంతరం పెండ్లిమర్రి మండలం వెల్లటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు, ర్యాలీ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, ప్రజలు పాల్గొన్నారు.

యాప్‌లు బోధనేతరం కాదా

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 1, ప్రభాతవార్త:

ఉపాధ్యాయులను ఎటువంటి బోధనేతర కార్యక్రమాలకు అనుమతించవద్దంటూ 5, 10 ఏళ్లకొకసారి వచ్చే ఎన్నికల విధుల, జనన గణన నుంచి తప్పిస్తూ ఆర్డినెన్స్ తేవడంను ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్, కడప, అన్నమయ్య జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదరఉ్వలు రామసుబ్బయ్య, సీవీ ప్రసాద్, అలీఖాన్, చంగలరెడ్డి అన్నారు. అనునిత్యం పాఠశాలల భవన నిర్మాణాలు, మధ్యాహ్న భోజనం తనిఖీ, యాప్‌ల నిర్వహణంటూ బోధనేతర కార్యక్రమాలున్న వాటిని తప్పించాలని రోజూ మొరపెట్టుకున్నా కనికరించకుండా ఇలాంటి ఆర్డినెన్స్‌లు తేవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలపై పరిష్కార దిశలో అడుగులు వేయాలని కోరారు.

వర్క్ అడ్జస్ట్‌మెంట్‌కై తాజా ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

పాఠశాలల్లో వర్క్ అడ్జస్ట్‌మెంట్ మీద ఉపాధ్యాయులను అవసరమున్న పాఠశాలలకు డిప్యూటేషన్ చేయాలంటూ వెలువడ్డ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని సీవీ ప్రసాద్ కోరారు. కానీ శాశ్వత ప్రాతిపదికన పోస్టులు మంజూరు చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ వలన ఒరిగేదేమీ లేదన్నారు. ప్రస్తుతం వెంటనే బదిలీలు జరిపి పదోన్నతులు పొందిన వారికి పాఠశాలలు కేటాయిస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 1, ప్రభాతవార్త:

పోలీసు ఉద్యోగ వయోపరిమితి ఐదు సంవత్సరాల పెంచాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరి, గంగా సురేష్ కోరారు. గురువారం బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వచ్చి కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు శాఖలో ప్రతి ఏటా 6500 ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు మాట ప్రకారం మూడు సంవత్సరాలు కలిపి 19500 ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉన్నప్పటికీ పట్టభద్రుల, ఉపాధ్యాయ, శాసన మండలి ఎన్నికలు దగ్గర పడుతున్న తరునంలో 6511 పోలీసు ఉద్యోగ నియామకాల కోసం ప్రకటన ఇచ్చారని అయితే వయో పరిమితి ఎస్సైకి 21 నుంచి 27 సంవత్సరాలు, పోలీసులకు 18 నుంచి 24 వరకు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఏడబ్ల్యూఎస్ వారికి 5 సంవత్సరాలు వయో పరిమితి సడలింపు) నిర్ణయించడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్ దేవ్, నగర కార్యదర్శి చైతన్య, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సోదరుడిపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

కమలాపురం, డిసెంబరు 1, ప్రభాతవార్త:

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరుడు వార్నింగ్ పై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఐటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబిద్‌షేక్, ఐటీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహాలు తెలిపారు. ఆయనపై 4 కేసులు నమోదు చేసిన జాతీయ మానవ హక్కుల కమిషన్ ఫిర్యాదులను ఏపీ డీజీపీ, అధికారులకు పంపిన కమిషన్ వైస్‌ఆర్ ఒక్క మాట చెప్పి ఉంటే చంద్రబాబును మొద్దు శీను అంతం చేసేవాడన్న చంద్రశేఖర్‌రెడ్డి ఇప్పుడు తన తదుపరి లక్ష్యం లోకేష్ అంటూ వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి వ్యాఖ్యలతో చంద్రబాబు, లోకేష్‌కు ప్రాణ హాని ఉందని ఫిర్యాదు చేశారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం

తంబళ్లపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:

హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టి ఎయిడ్స్ రహిత సమాజం కోసం ఎయిడ్స్‌ను తరిమి కొట్టాలని సీహెచ్‌సీ డా.ఆశాలత హితబోధ చేశారు. గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కృషి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్లు ఆశాలత, బాబాఫకృద్దీన్, వెంకట రామయ్య ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై తంబళ్లపల్లె పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాస్‌రోడ్డులో కౌన్సిలర్ చంద్రమోహన్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎల్టీ బాలాజీ, కృషి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, జగదీష్, మేల్ వర్కర్ కృష్ణా నాయక్, పోర్టు నరసింహులు, సావిత్రి, కళావతి, శ్రీదేవి, నాగరాణి, ప్యారీ, వసంత, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మామిడిలో సస్యరక్షణ చేపడితే మంచి దిగుబడులు

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:

మామిడిలో పూత దశలోనే సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగు బడులు వస్తాయని ఉద్యానవనశాఖాధికారి నాగమణి పేర్కొన్నారు. గురువారం దిన్నెపాడు గ్రామంలో మామిడి పూత, పిందె సమయంలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నాగమణి మాట్లాడుతూ పూత త్వరగా ఒకే సారి రావడానికి ఆడ పూల శాతం పెరగడానికి 13.0.45 (మల్టీకె) 10 గ్రాములు నీటికి సొల్యుబోరాన్ ఈ గ్రాములు లీటరు నీటికి మరియు జింక్ సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. మామిడిలో పూమొగ్గ దశలో తేనె మంచు పురుగు, మసి తెగులు, పక్షి కన్ను తెగులు, బూడిద తెగులు వచ్చే అవకాశం ఉందని వీటి నివారణకు లామిడ సైహలోత్రిన్ 1 మి.లీ లీటరు నీటికి నీటిలో కరిగే సల్ఫర్ 2 గ్రా లీటరు నీటికి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ రఫీ, అభ్యుదయ రైతు వేణుగోపాలరెడ్డి, ఆర్‌బీకే పవన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:

ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వెంకటేశ్వర జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజీలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీగల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు చెన్నకృష్ణ హాజరై ఎయిడ్స్ అనేది అంటు వ్యాధి కాదని నివారణ ఒక్కటే మార్గమని ముందు జాగ్రత్త చర్యలు పాటించి ఎయిడ్స్ వ్యాధిని పారదోలాలని తెలిపారు. కార్యక్రమంలో లాయర్ చెన్నకృష్ణయ్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్వీ కృష్ణారెడ్డి ఆరోగ్య సిబ్బంది కళాశాలఅధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలంఖాన్‌పల్లె నిర్వాసితులకు న్యాయం చేయాలి

కడప ఏడురోడ్లు, డిసెంబరు 1, ప్రభాతవార్త:

కడప జిల్లా ఆలంఖాన్‌పల్లె ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా స్థిర నివాసం ఏర్పరచుకొని జీవిస్తున్న పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చివేస్తుండడంతో కాంగ్రెస్ నేతలు గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించి కూల్చివేతలపై అధికారులతో మాట్లాడారు. ముందుగా బాధితులు కాంగ్రెస్ నేతలతో తమ గోడు వెల్లబోసు కున్నారు. తమకందరికీ పట్టాలు ఇప్పించాలని వారు వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, కడప ఎమ్మార్వోతోనూ కడప ఆర్డీవోతో ఫోన్‌లో మాట్లాడి ఇల్లు కోల్పోతున్న ప్రతి ఒక్కరికి పట్టాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు సానుకూ లంగా స్పందించారు. ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెంకట రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, నేతలు మామిళ్ల బాబు, హజరతయ్యా, గంగాదర్, సురేష్‌బాబు, శ్రీనివాసులు, సూర్యుడు, వేణుగోపాల్, అరుణ, లోకేశ్వరి, సంతోషి పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న

కడప ఏడురోడ్లు, డిసెంబరు 1, ప్రభాతవార్త:

నగరంలోని నూర్ బాషా సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డిసెంబరు 1వ తేదీ బ్లడ్ డొనేషన్ మెగా క్యాంప్ నిర్వహిస్తూ ఉంటారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు, విద్యావేత్తలు సుభాన్‌బాషా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబరు 1వ తేదీ బ్లడ్ డొనేషన్ మెగా క్యాంప్ నిర్వహించడం దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మన్నూర్ అక్బర్ అభినందనలు తెలిపారు. యువత ప్రతి ఒక్కరూ మూడు నెలలకోసారి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వ్యవ స్థాపకులు లయన్ పఠాన్ ఖాదర్‌బాషా, నూర్ బాషా సంఘం రాష్ట్ర అధ్య క్షులు మన్నూరు అక్బర్‌కు అభినందనలు తెలుపుతూ జ్ఞాపిక అందజేశారు. ఆయన చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీర్ అహ్మద్, ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ నాయకులు జాకీర్, ముస్లిం నాయకులు సలీం పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు రద్దు చేయడం తగదు : ఐటా

కడప ఏడురోడ్లు, డిసెంబరు 1, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం 1 నుంచి 8వ తరగతి మైనార్టీ విద్యార్థులకు అందిస్తున్న ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను ఉన్నట్లుండి రద్దు చేయడం అత్యంత శోచనీయమని ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.అబ్దుల్ రజాక్ జిల్లా అధ్యక్షులు ఎస్.నజీర్ బాష ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. అర్హులైన మైనార్టీ విద్యార్థులకు రూ.వెయ్యి నుంచి రూ.6వేలు వరకు వస్తాయన్నారు. ఈ విద్యా సంవత్సరం దేశ వ్యాప్తంగా మైనార్టీ విద్యార్థులకు దరఖాస్తు చేసుకోవడానికి 3 నెలల సమయం ఇచ్చి అందరూ దరఖాస్తు చేసుకున్న తరువాత గడువు ముగిసిన తరువాత ఉన్నట్లుండి ఆపివేయడం తగదన్నారు.

అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి చేయూత

పెద్దతిప్పసముద్రం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తికి హార్దికంగా ఇబ్బంది పడుతున్న కష్టాన్ని గుర్తించిన యంగ్ ఇండియా సేవా సంస్థ అధ్యక్షులు తంగిడి రాజశేఖర్ రెండు నెలలకు సరిపడే మందులు అందజేశారు. పిటిఎం మండలానికి చెందిన పోతుపేట గ్రామంలో నివసిస్తున్న కె. నారాయణస్వామి (57) కొద్ది రోజులుగా అనా రోగ్యంతో నరాలకు సంబంధించి వ్యాధితో లేవులేని స్థితిలోకి చేరుకున్నాడు. అనారోగ్యం పాలైన ఇతనికి మానవత దృకల్పంతో రెండు నెలలకు సరిపడే తన వంతు సహాయంతోయంగ్ ఇండియా సేవా సంస్థ అధ్యక్షులు రాజశేఖర్ మందులు మెడిసిన్ గురువారం తన నివాసానికి వెళ్లి అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సేవాసంస్థ సభ్యులు వినోద్. ఏఎన్ఎం నిర్మల. ఆశా వర్కర్ పద్మ. నక్క మహేష్.పవన్ రాయల్ పాల్గొన్నారు

ఎయిడ్స్ నివారణపై అవగాహనా సదస్సు

ప్రొద్దుటూరుఅర్బన్, డిసెంబర్ 1, ప్రభాతవార్త

స్థానిక లేపాక్షి డిగ్రీ కళాశాలలో గురు వారం ఎయిడ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థు లు, యువతరం ఎయిడ్స్ వ్యాధి పట్ల జాగ్రత్త వహించి, ఆరోగ్యవంతులుగా ఉండా లని సూచించారు. స్థానిక ప్రభుత్వ వైద్యులు డాక్టర్. సి.సునీల్ కుమార్ మాట్లా డుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల యువకులు ఏలాంటి మెలకువలు కలిగివుండాలో తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగభూషణశర్మ వ్యాధి పుట్టుక, పరిణామక్రమం వ్యక్తి ఆరోగ్యం సమాజ ఆరోగ్యానికి ఏవిధంగా దారి తీస్తుందో తెలియ జేసారు. కార్యక్రమంలో సిర్డ్ ప్రెసిడెంట్ ఎంవి సుబ్బారెడ్డి , డిపిఎమ్ఓ శివ శంకరయ్య , ఆశా వర్కర్లు, కళాశాల అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

ఎస్‌టి కాలనీలో రామాలయానికి భూమిపూజ

గోపవరం,డిసెంబర్ 1 ప్రభాతవార్త;

మండలంలోని పిపి కుంట ఎస్‌టి కాలనీలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి సమరసతా సేవా ఫౌండేషన్ ఆద్వర్యంలో భూమి పూజా కార్యక్రమం గురువారం జరిగింది.మండల సమరసతా సేవా కన్వీనర్ ఓబులపతి ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఇటువంటి కార్యక్రమం తమ గ్రామంలో జరగడం పట్లా తమకు ఆనందంగా ఉందని ఆగ్రామ ఎస్‌టీలు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి మరో కన్వీనర్ చంద్రకళావతా కృషి పట్లా ఆగ్రామ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేసారు.కాగా టిటిడి, శ్రీవాణీ ట్రస్టు ఆర్థిక సాయంతో ఆలయ నిర్మాణం జరుగుతుంది. కార్య క్రమంలో కన్వీనర్ ఓబులపతి పలు విషయాలను భక్తులకు వివరించారు. కార్యక్రమానికి పరిసర గ్రామాల నుంచి అదిక సంఖ్యలో భక్తులు హాజరైనారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

– ప్రభుత్వ హోమియో వైద్యులు డా.షాకీర్ హుసేన్

కమలాపురం, డిసెంబరు 1, ప్రభాతవార్త:

ప్రభుత్వ హోమియో వైద్యులు డా.షాకీర్ హుసేన్ కమలాపురం పట్టణంలో ఉన్న గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్తులకు తగు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు అయిన డెంగీ, మలేరియా, టైఫాయిడ్ చికెన్ గన్యా, చికెన్ పాక్స్, మీజాల్స్ లాంటి వ్యాధులు రాకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా హోమియో మందులను పంపిణీ చేయడం జరిగింది. చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు లాంటి వాటికి హోమియోలో మంచి మందులు ఉన్నాయని స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి మంగళ, గురు, శనివారాల్లో అందుబాటులో హోమియో వైద్యులు షాకీర్ హుసేన్ ఉంటారని ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

దివ్యాంగుల సమస్యలపై స్పందించిన కేంద్ర మంత్రులు

పెద్దతిప్ప సముద్రం డిసెంబర్ 1, ప్రభాతవార్త

గత నెల 9వ తేదీన అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని కేంద్రమంత్రి నారాయణస్వామిని ఏపీ జిల్లా వికలాంగుల జేఏసీ అధ్యక్షుడు సురేంద్ర కలిసి రాష్ట్రంలో ఉన్న దివ్యంగుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందని. ఆ సమస్యలను త్వరలో స్పందించే విధంగా కేంద్ర మంత్రుల వారి సలహాదారులు నుంచి సమాచారం వచ్చిందని జిల్లా వికలాంగుల జేఏసి అధ్యక్షుడు సురేంద్ర గురువారం వివరించారు. దివ్యం గులకు పరికరాలు. 2016 చట్టం గురించి.జీవనోపాధి గురించి. ఇంకా తదితర విషయాలపై హామీ ఇచ్చారని. కేంద్ర మంత్రిని కలవడానికి అవకాశం ఇచ్చి సహాయ సహకారాలు అందించిన బిజెపి రాష్ట్ర నాయకులు సాయిలోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్ఐవీ బాధితులకు ఉచిత శిక్షణ

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త:

ఏపీ వైద్య విధాన పరిషత్ ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి ఆవరణలో గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఆనంద్‌బాబు మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలనలో భాగంగా ఏపీ ప్రభుత్వం ఈ సంవత్సరం సమానత్వం అనే నినాదం తీసుకు వచ్చిందని తెలిపారు. తదనంతరం జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఏఆర్‌టీ మెడికల్ ఆఫీసర్ సూర్య నాగలక్ష్మి, శ్రీని వాసులు మాట్లాడుతూ ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి 95:95:95: ద్వారా బద్దమైన కార్యాచరణ రూపొందించి హెచ్ఐవీ బాధితులకు హెచ్ఐవీ బారిన పడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు, సేవలు అందిస్తుందని తెలిపారు. పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ ఇలియరాణి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్, నజీర్, ఆర్టీ కేంద్రం రామకృష్ణారెడ్డి, బాషా, గోవిందరెడ్డి, రేవతికుమార్, వినయ్‌బాబు, చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ కుమార్, పుల్లయ్య, లక్ష్మీప్రసన్న, క్షయ నివారణ సిబ్బంది, చైల్డ్ ఫండ్ ఇండియా, పేర్‌ఇండియా, వీహెచ్ఎస్ సంస్థల సిబ్బంది, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

డాడీ హోంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

జమ్మలమడుగు, డిసెంబరు 1, ప్రభాతవార్త:

మైలవరం మండలంలో ఉన్న రాజా ఫౌండేషన్‌లోని డాడీ హోంలో ఉన్న అనాథ వృద్ధులు చిన్నారుల సమక్షంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు కుందా భాస్కర్, ప్రధాన కార్యదర్శి కాటం పార్థసారథి తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం జమ్మలమడుగు రోటరీ క్లబ్‌లోని డాడీ హోంలో ఉన్న అనాథ చిన్నారులకు వృద్ధులకు రోటరీ క్లబ్ తరుపున దుప్పట్లు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పతం కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు శ్రీనివాస్, సంజీవ రాయుడు, గురుప్రసాద్, రఫీ, గౌతంరెడ్డి, రాజా ఫౌండేషన్, సిబ్బంది కవిత, చిన్ని, కళావతి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ కోసం పాదయాత్ర : సీపీఐ

జమ్మలమడుగు, డిసెంబరు 1, ప్రభాతవార్త:

ఉక్కు పరిశ్రమ కోసం పాదయాత్రను డిసెంబరు 9 నుంచి 13 వరకు కన్యతీర్థం టు కలెక్టరేట్ వరకు జరుగుతున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. స్థానిక జమ్మలమడుగులోని వివేకానంద జూనియర్ కాలేజీలో అఖిల పక్షం నేతలు పాదయాత్ర పోస్టర్లు విడుదల చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మూలే వెంకట సుబ్బారెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, సీపీఎం నాయకులు శివనారాయణ, బీఎస్పీ నాయకులు ప్రకాశం మాట్లాడుతూ విభజన చట్టంలోని ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశం స్పష్టంగా ఉన్నప్పటికీ ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రులు మారినప్పటికీ పరిశ్రమ నిర్మాణానికి నోచుకోకపోవడం ఏపీ ప్రజల దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు చాంద్‌బాషా, లోకేష్, డీవై ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఎంఆర్‌పీఎస్ నాయకులు నరసింహులు, ఆర్డీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, ఎస్ఎఫ్ఐ నాయకులు వినయ్‌కుమార్, సీఐటీయూ, సీపీఐ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

శంకర్ గెలుపే లక్ష్యం : టిడిపి

బి.కొత్తకోట డిసెంబరు 1, ప్రభాతవార్త

తంబళ్లపల్లె ఎమ్మెల్యేగా మచ్చలేని మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్‌ను గెలిపించుకోవడమే లక్ష్యంగా కలసి పోరా డుదామని అసెంబ్లీ పోల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా మండల అధ్యక్షుడు నారాయణస్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ మచ్చలేని నాయకుడిగా ఎదిగారని ప్రశంసించారు. ఆయన ప్రజా సేవ కోసం తన సొంత నిధులని ఖర్చు చేసిన నిరాడంబరుడని కొనియాడారు. తంబలపల్లి నియోజకవర్గంలో ప్రజా స్వామ్యం బతికి బట్ట కట్టాలంటే తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ముఖ్యమంత్రి చేయడమే మన అందరి లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రెసిడెంట్ బంగారు వెంకటరమణ, రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి మస్తాన్ , సుకుమార్, షమీఉల్లా, రియాజ్ అల్లి, శిల్పా అంజి, మస్తాన్, కనకంటి ప్రసాద్, బీరంగి ఆనంద్, చాకనా రాజా, దేవుడు నాగరాజు, రంజిత్ కుమార్, గట్టు భాస్కర్‌రెడ్డి, ఉసేన్ ఖాన్, నారాయణ, నరసింహులు, ఎక్స్ ఎంపిటిసి రమణారెడ్డి, గోపి, బండి రమణ పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికిపై సమీక్ష

కడప వైద్య విభాగం, డిసెంబరు 1, ప్రభాతవార్త:

కడప నగరంలోని జిల్లా తెదేపా కార్యాలయంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, రాష్ట్ర నాయకులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్ మాట్లాడుతూ క్లస్టర్లు, యూనిట్, వార్డు ఇన్‌ఛార్జిలతో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్య క్రమంపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో అనుసరిచాల్సిన అంశాలను గురించి వివరించారు. డిసెంబరు 2 నుంచి ఇదేం ఖర్మ – మన రాష్ట్రానికి కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం అసమర్థతను తెలియజేయాలని వారి సమస్యలు చెప్పుకునేలా భరోసా కల్పించాలని వారి చేత 9261292612 నంబరుకు మిస్డ్‌కాల్ ఇప్పించి పోరాటంలో భాగస్వాములను చేయాలని సూచించారు. కార్య క్రమంలో తెదేపా నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వికాస హరికృష్ణ, తెలుగు రైతు నాయకుడు లక్ష్మ

అయ్యప్ప స్వామి దేవస్థానంలో అఖండ ఏకస్వర్ణ పూజలు

నిరంతరాయంగా అయ్యప్ప స్వామి నామస్మరణ

బద్వేలు, డిసెంబరు 01 ప్రభాతవార్త :

పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిరంతరాయంగా అఖండ ఏకస్వర్ణ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నిరంతరాయంగా అయ్యప్ప స్వామి నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. అయ్యప్ప స్వామి దేవస్థాన నిర్మాణం కోసం ఆలయ నిర్వాహకులు, గురుస్వామి రాగిమాను ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో నిరంతరాయంగా భజన కార్యక్రమం చేపట్టారు. ఎక్కడే గానీ భజన ఆపకుండా అయ్యప్ప స్వామి నామస్మరణాన్ని జపిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. బుధవారం పడిపూజ నిర్వహించిన అనంతరం మొదలైన అఖండ ఏకస్వర్ణ భజన కార్యక్రమం నిర్వహించగా వందలాది మంది భక్తులు హాజరై అయ్యప్ప స్వామి నామాన్ని జపించారు. మధ్య మధ్యలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తూ భజనలు కొనసాగించారు. ఇలా చేయడం వల్ల గ్రామాభివృద్ధి జరగడమేగాక ఆలయ నిర్మాణం వేగంగా జరగాలనే సంకల్పంతో చేస్తున్నట్లు తెలిసింది. పాల్గొన్న గురుస్వాములు అయ్యప్ప స్వామి నామస్మరణాన్ని జపించారు. భజన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం అయ్యప్ప భక్తులకు కనువిందు చేసింది. గురుస్వామి రాగిమాను ప్రతాప్ తండ్రి రాగిమాను రంగయ్య జ్ఞాపకార్థం భిక్ష కార్యక్రమం నిర్వహించారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన కేంద్ర వైద్య బృందం

దువ్వూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:

స్థానిక పీహెచ్‌సీ కేంద్రాన్ని గురువారం జాతీయ వైద్య మిషన్ బృందం తనిఖీ చేసింది. ఈ బృందం సభ్యులైన డా.రమణ, శ్రీనివాస్, శ్రీనివాసులు, జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ అధికారి నాగశశిభూష ణ్‌రెడ్డి, నారాయణలతో కలిసి పీహెచ్‌సీలోని వివిధ విభాగాలు పరిశీలించారు. పై అధికారులు ఆసుపత్రిలో ని కాన్పులు, మందుల గదిని పరిశీలించారు. అధికా రులు ప్రజలకు ఏవిధమైన వైద్య సేవలు అందుతున్నాయి. వైద్యసిబ్బంది పనితీరు, ఆసుపత్రిలోని సౌకర్యాలు మరియు రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఇందులో లోపాలు గుర్తించి తగిన సూచనలు, సల హాలు ఇచ్చారు. ప్రజలకు మేలైన, మెరుగైన వైద్యసదుపాయాలు కల్పించాల న్నారు. పీహెచ్‌సీకి వచ్చే రోగుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఇంకా మెరుగైన సేవల గురించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. కేంద్ర ప్రభు త్వం సూచనల మేరకు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ సబ్యులు నీలాపురం ఉప కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డా.సమీరా, విజయకుమారి, వైద్యసిబ్బంది శివరామయ్య, మురళీ, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనకు విద్యార్థుల ప్రతిజ్ఞ

రాజంపేటలో విద్యార్థుల ర్యాలీ

రాజంపేట అర్బన్, డిసెంబరు 1 ప్రభాతవార్త

ఎయిడ్స్ ర్యాలీ నిర్మూలనకు తమవంతు కట్టుబడి ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలనకు విద్యార్థులు, సిబ్బంది పాటుపడాలని ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు సమాజంలో చైతన్యం తీసుకురావాలన్నారు. అందులో భాగంగానే విద్యార్థులు నిర్వహించే ఎయిడ్స్ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రిన్సిపల్, రెడ్‌రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.రామకృష్ణ ప్రారంబించారు. డిగ్రీ కళాశాల నుంచి పాతబస్టాండు వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సిసి కోఆర్డేటర్ మేజర్ విజయభాస్కర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎల్.రాజమోహన్‌రెడ్డి, స్థానిక పిహెచ్‌సి సిబ్బంది పి.నరసింహరాజు, చైతన్యకుమార్, ఐసిడిసి కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

'వార్త'కు స్పందన

టంగుటూరులో భూ ఆక్రమణపై రెవెన్యూ అధికారుల హెచ్చరిక

ఆక్రమించిన స్థలంలో ప్రభుత్వ స్థలమని బోర్డు ఏర్పాటు

రాజంపేట అర్బన్, డిసెంబరు 1 ప్రభాతవార్త

నందలూరు మండలం టంగుటూరు రెవెన్యూ పొలంలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై రెవెన్యూ అధికారులు స్పందించారు. 'వార్త' దినపత్రికలో గతనెల 28న 'టంగుటూరు రోడ్డులో ప్రభుత్వ భూమి కబ్జా, అన్నీ సొమ్ము చేసుకొంటున్న నేత' శీర్షికన వార్త వెలువడడంతో జిల్లా కలెక్టర్ గిరీషా స్పందించారు. భూ ఆక్రమణపై విచారణకు ఆదేశించారు. ఈ మేరకు రాజంపేట ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి ప్రభుత్వ భూమిలో ఎవరూ ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని నందలూరు తహశిల్దారు ఉదయ్‌కుమార్‌రాజును ఆదేశించారు. ఈ మేరకు నందలూరు తహశిల్దారు టంగుటూరు రోడ్డులోని సర్వేనంబరు 885/ఇలో 90 సెంట్ల భూమి ప్రభుత్వానికి చెందినదని, ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకొంటామని నందలూరు తహశిల్దారు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఆక్రమణల దారులపై ఏమి చర్యలు తీసుకొంటారో వేచి చూడాల్సి ఉంది.

ఎయిడ్స్ నివారణ మనందరి బాధ్యత

– ఎస్‌బివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకటసుబ్బారెడ్డి

బద్వేలు అర్బన్, డిసెంబరు 01 ప్రభాతవార్త :

ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా స్థానిక బిజివేముల వీరారెడ్డి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా॥ కె.వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ డా॥ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న భయంకరమైన వ్యాధి ఎయిడ్స్ అని, ఇది భయంకరంగా విస్తరిస్తూ మానవాళి అస్థిత్వానికి ప్రమాదకరంగా పరిణమిస్తుందన్నారు. దీని నివారణకు సురక్షితమైన మానవ జీవన విధానాన్ని ప్రజలందరూ ఎంచుకోవాలన్నారు. వర్ధమాన దేశాలలో ఎయిడ్స్ వ్యాధి ఆందోళనకరంగా విస్తరిస్తుందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ అనేక చర్యలు చేపడుతున్నా చాప కింద నీరులా ఈ వ్యాధి విస్తరిస్తూనే ఉందన్నారు. ముఖ్యంగా కార్మిక, కర్షక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వృత్తిపద సంస్థలు ఆరోగ్య విద్యలు ప్రబోధించి ప్రజలను చైతన్యం చేయాలని వారు పేర్కొన్నారు. ఎయిడ్స్ వ్యాధిని నిర్మూళించి వ్యక్తిగత జీవన ప్రమాణాలను మెరుగుపరిచి మానవ జాతి మనుగడ కోసం కృషి చేయాలన్నారు. కళాశాల జాతీయ సేవా పథకం 1,2,3 యూనిట్లు ఏర్పాటుచేసిన ర్యాలీలో పలువురు విద్యార్థులు పాల్గొని ఎయిడ్స్ వ్యాధి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ర్యాలీలో నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాతయ సేవా పథకం సమన్వయకర్తలు డా॥ యం.దొరసాని నాయక్, సి.హెచ్.ఈశ్వరయ్య, ఇ.మహేష్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

మధ్యాహ్న భోజనం పరిశీలన

విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధన లక్ష్యంగా కృషి చేయాలి

– జిల్లా విద్యా శాఖాధికారి దేవరాజు

అట్లూరు, డిసెంబరు 01 ప్రభాతవార్త :

అట్లూరు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారి దేవరాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, పాఠశాల ప్రాంగణంలో సరస్వతీ దేవి విగ్రహం, విద్యార్థుల క్రమశిక్షణ పట్ల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులను అభినందించారు. 10వ తరగతి విద్యార్థులతో మమేకమై వారిని చైతన్యవంతమయ్యేలా పలు సూచనలు ఇచ్చారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ఆ లక్ష్యాన్ని చేరే దిశగా కృషి చేయాలని ఉద్బోదించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన ఫలితాలే కొలమానంగా కాకుండా వారితో స్నేహపూర్వక వాతావరణంలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడాలన్నారు. మధ్యాహ్న భోజనంపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వంట ఏజన్సీ మరింత నాణ్యతగా భోజన తయారీపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల సిబ్బంది సమావేశం ఏర్పాటుచేసి సహృద్భావ వాతావరణంలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం స్టడీ అవర్‌ను తప్పకుండా జరపాలని, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించి కార్యాలయానికి నివేదించాలని తెలిపారు. రాష్ట్ర స్థాయి సైన్స్ కాంగ్రెస్, అంతర్ జిల్లా క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. పాఠశాల విద్యార్థుల సంఖ్యను మరింత పెంచి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి విలయం రాజు, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనమివ్వాలని వినూత్న నిరసన

ఓబులవారిపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీలో పనిచేసే ఔట్ సోర్సింగ్ కార్మికులకు గురువారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏపీ ఎండీసీ కార్యాలయం ఎదుట చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. అందులో ప్లకార్డులు మెడలో వేసుకొని కార్మి కుల డిమాండ్లు, కోర్కెలను తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా సంస్థలో పని చేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పలుమార్లు యాజ మాన్యానికి నిరసనలతో, సానుకూలంగా తెలిపినప్పటికీ వారి నుంచి ఎటువంటి స్పందన లేదని కార్మికులు వాపోయారు. భోజన విరామ సమయంలో వారి డిమాండ్లను నిరసనల ద్వారా అధికారులకు తెలిపారు. సీహెచ్ చంద్ర శేఖర్‌రెడ్డి హాజరై కార్మికుల పక్షాన వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ సలహాదారు శంకరయ్య, ఏపీ ఎండీసీ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ భాస్కర్, జనరల్ సెక్రటరీ సుబ్బ రాయుడు, నాయకులు రేకులకుంట వెంకటేష్, దానయ్య, చంద్రశేఖర్, మణి, పెంచలయ్య, ధనలక్ష్మి, లక్ష్మీకాంత్, ప్రతాప్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎస్‌కేపి కళాశాల విద్యార్థులు

బద్వేలు రూరల్, డిసెంబరు 01 ప్రభాతవార్త :

జిల్లా స్థాయిలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్ 19 విభాగంలో జిల్లాస్థాయి సెలక్షన్స్‌లో శ్రీ కన్యకా పరమేశ్వరి (ఎస్‌కెపి) జూనియర్ కళాశాల నుండి వివిధ విభాగాలలో రాష్ట్ర స్థాయికి నలుగురు విద్యార్థులు ఎంపికైనందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బసవయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి బాక్సింగ్ మరియు థ్రె బాక్సింగ్ లకు బి.సుశాంత్ జ్ఞానరాజు, బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో పి.నాని ఎంపికైనట్లు వారిని అధ్యాపక బృందం అభినందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడా రంగంలో కూడా ప్రతిభ సాధించాలని, క్రీడలలో మరింత చురుగ్గా రాణించి రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ బహుమతి సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కళాశాలకే కాకుండా తల్లిదండ్రులకు కూడా మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఓబుల్ రెడ్డి,పలువురు అధ్యాపకులు గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చలపాటి హరినాథ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 1 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి చలపాటి హరినాథ్ కుటుంబాన్ని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఉపసర్పంచ్ తోట శివసాయి, ముప్పాల హేమనవర్మలు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా హరినాథ్ తల్లి సత్యవతమ్మ ఆకస్మికంగా మృతిచెందిన విషయం విధితమే. ఈనేపథ్యంలో రైల్వేకోడూరు శాసనసభ్యులు, కొరముట్ల శ్రీనివాసులు, ఉపసర్పంచ్ తోట శివసాయి, హేమనవర్మ, కలువ మురళిలు, పట్టణ అధ్యక్షులు రమేష్,రైల్వేకోడూరు సర్పంచ్ శివయ్య హరినాథ్ కుటుంబాన్ని పరామర్శించారు.

మహాసభలను విజయవంతం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం

చిట్వేలి, డిసెంబరు 1 ప్రభాతవార్త

ఈనెల 8, 9, 10 తేదీల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో జరగనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభలను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పందికాళ్ల మణి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల పరిధిలోని కమాలపురం ఎస్‌టి కాలనిలో ఉపాది కూలీలతో కలిసి మహాసభల గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు భూమి, ఉపాది, కనీస వేతనం, సామాజిక న్యాయం లభించాలనే లక్ష్యంతో 1934లో ఏర్పాటు అయిన ఈ సంఘం నేడు దేశవ్యాప్తంగా 80 లక్షల మంది కష్టజీవుల హక్కుల కోసం నిరంతరంగా పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపి కామ్రేడ్ బృందాకారత్, అఖిలభారత అధ్యక్ష, కార్యదర్శులు విజయరాఘవన్, డి.వెంకట్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారావు, వెంకటేశ్వర్లు పాల్గొంటారని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి తన మద్దతును తెలిపారు. వ్యాకాస కోడూరు మండల కన్వీనర్ శివయ్య, ఉపాధిహామి కార్మికులు యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫారం చుట్టు ఫినిషింగ్ ఏర్పాటు చేయాలి

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 01ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలో ప్రభుత్వాస్పత్రి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదాలకు గురికాకుండా ట్రాన్స్‌ఫారం చుట్టూ ఫినిషింగ్ చేయాలని మావన హక్కుల పరిరక్షణ ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాదరావు గురువారం విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ ప్రధాన కార్యదర్శి, చీఫ్ అడ్వైజర్ పనిరావు, కడప జిల్లా సెక్రటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

–డీఈవో రాఘవరెడ్డి

రాయచోటి టౌన్.డిసెంబర్ 01 ప్రభాతవార్త

దేశానికి అవసరమైన భావి శాస్త్రవేత్తలను తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి వై.రాఘవరెడ్డి అన్నారు. గురువారం స్థానిక డైట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ విజయవంతమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 108 ప్రాజెక్ట్‌లను విద్యార్థులు ప్రదర్శించగా 7 ఉత్తమ ప్రాజెక్ట్‌లను రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపిక చేశారన్నారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞాన ప్రగతితోనే దేశాభివృద్ధి సాధ్యమని పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి జాతియ బాలల సైన్స్ కాంగ్రెస్ సహకరిస్తుందని తెలిపారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పదం పెంపొందించటానికి ఇటువంటి కార్యక్రమాలు సహకరిస్తాయని తెలిపారు. విద్యార్థులను చక్కటి ప్రతిభను కనబరిచారని జిల్లా సైన్స్ అధికారి ఓబుల్‌రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ శివభాస్కర్, పిఆర్‌టియు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ రవీంద్రరెడ్డి, జిల్లా అకడమిక్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా ఎన్‌జిసి కో ఆర్డినేటర్ చంక్రదర్‌రాజు, అసోసియేట్ జిల్లా సైన్స్ ఆఫీసర్ రామచ్రంద, ఎంఈవోలు రమాదేవి, శ్యామల, రిసోర్స్‌పర్సన్స్ బాబా ఫకృద్దీన్, శివలక్ష్మి, ఆంజనేయులు, కిరణ్‌చంద్రకుమార్, అన్వర్, వెంకటరమణ, మురళీకృష్ణ, డైట్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

రాయచోటి టౌన్.డిసెంబర్ 01 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం లయన్స్ క్లబ్ సభ్యుడు కూనా విజయ్‌కుమార్ (విజయ్ రెడిమేడ్స్) 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రస్తుతం సీజన్‌లో ప్రజలను గడగడలాడిస్తున్న చలికి నిరుపేదలు, బస్టాండ్‌లో ఫ్లాట్ ఫామ్స్ పైన నివసించే నిరుపేదలకు గుర్తించి వారికి చలి నుంచి రక్షణ కోసం విజయ్‌కుమార్ మానవతా దృక్పథంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూనా ఆనంద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్, హరీష్ చంద్ర, చాన్‌బాష, వెంకటచలపతి, విజయ్‌రెడిమేడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న అనుచరునికి ఆర్థిక సాయం

టి.సుండుపల్లి.డిసెంబర్ 01 ప్రభాతవార్త

మండల పరిధిలోని మడితాడు పంచాయతీ బైనేని వారిపల్లికు చెందిన వీరబల్లి శివప్రసాద్, అజయ్‌రెడ్డికి అనుచరుడు. అతను గత కొంత కాలంగా బ్రెయిన్ ట్యూమర్ అనే వ్యాధితో ఉన్న విషయం తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి 50వేల రూపాయలు నగదును వారి కుటుంబ సభ్యులకు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి అందజేశారు. ఆపదలో ఉన్న మాకుటుంబాన్ని దేవుడిలా వచ్చి ఆదుకున్న అజయ్‌రెడ్డి కుటుంబానికి తామెప్పుడు రుణపడి ఉంటామని వారి కుటుంబసభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి నాయకులు పల్లం నాగేంద్ర గ్రామస్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పరిరక్షించే విధంగా కృషి చేయాలి

పబ్బతి సత్యనారాయణ సేవలు అభినందనీయం

– మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్

బద్వేలు అర్బన్, డిసెంబరు 01 ప్రభాతవార్త :

మొక్కలు నాటి వాటిని పరిరక్షించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ అన్నారు. గురువారం ప్రముఖ వ్యాపార వేత్త పబ్బతి సత్యనారాయణ, సతీమణి శ్రీదేవిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం అనాథాశ్రమంలోని అనాథ వృద్ధులకు రుచికరమైన భోజనం, పండ్లు, తినుబండరాలను ఏర్పాటుచేసి, అనంతరం వృద్ధాశ్రమం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ మాట్లాడుతూ వృద్ధాశ్రమ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అన్నారు. మొక్కలు నాటడం వలన మానవాళి మనుగడకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో వల్లంకొండు ధనలక్ష్మీ, పబ్బతి సాయి, మణికంఠ రిషితో పాటు పలువురు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు :

పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ హరిహర సుతన్ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం సాయంత్రం అయ్యప్ప స్వామి భక్తులకు పబ్బతి సత్యనారాయణ, సతీమణి శ్రీదేవి కుటుంబ సభ్యులు భిక్షను ఏర్పాటుచేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పబ్బతి హజరత్, బచ్చు సురేష్, పబ్బతి సత్యనారాయణ, పబ్బతి హైమావతి, వెంకటసుధామణి, బచ్చు శివకుమారి, పబ్బతి వసంతకుమారి, రత్నాలు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

బీసీలపై మొసలి కన్నీరు కారుస్తున్న వైసిపి ప్రభుత్వం

ప్రొద్దుటూరు డిసెంబర్ 1, ప్రభాతవార్త

రాష్ట్రంలో బీసీలను రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా గౌరవం పెంచు తామన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీలను చిన్నాభిన్నం చేశారని అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసి ఇప్పుడు బీసీలను ఉద్ధరిస్తామని బీసీల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రయత్నించడం సిగ్గుచేటని, బీసీలపై మాట్లాడే నైతిక అర్హత కోల్పోయారని టిడిపి జిల్లా బీసీ నాయకులు మండిపడ్డారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ బీసీ లకు తమ ప్రభుత్వంలోనే రాజ్యాంగ పదవులు కల్పించామన్న వైసీపీ ప్రభుత్వం రాజకీయాలలో బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 25 శాతానికి తగ్గించి వైసిపి ప్రభుత్వం ఎన్నికలు జరిపిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 27 మంది బీసీ నాయకులు హత్యకు గురయ్యారని 6000 మందిపై అక్రమ కేసు లు బనాయించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీలంతా ఏకమై వైసీపీ ప్రభుత్వానికి మంగళం పాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గురప్ప యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి ఎన్ శివరాం జిల్లా మైనారిటీ అధికార ప్రతినిధి అల్తాఫ్ హుస్సేన్ కడప పార్లమెంటు టిడిపి కార్యదర్శి సిద్దయ్య బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ టిడిపి నాయకులు మనోహర్ లు పాల్గొన్నారు.

కోడ్ నెస్ట్ వారి ప్లేస్మెంట్ డ్రైవ్

కడప.డిసెంబర్ 01 ప్రభాతవార్త

కడప నగరంలోని కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీలో,కోడ్ నెస్ట్ వారు ఈ రోజు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. చివరి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న కంప్యూటర్,ఎలక్ట్రానిక్స్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ డ్రైవ్ లో పాల్గొన్నారు. రాత పరీక్ష మరియు మౌఖికంగా జరిగిన పరీక్షల లో నాగ ప్రసాద్,డి భావన,గంగ భవాని, ఒమర్ ఫరూఖ్ బేగ్, అస్మా, వసిం,ప్రియాంక లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ లిఖిత రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డా గిరిధర్, మధుసూధన్, చంద్ర కళ, రెడ్డి ప్రసన్న, తులసి లతో పాటు ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ మురళి లు పాల్గొన్నారు.

గోడపత్రిక, పిర్యాదు పెట్టెలతో బాలికలలో చైతన్యం

సంబేపల్లి.డిసెంబర్ 01 ప్రభాతవార్త

లైంగిక వేదింపులపై బాలికలలో చైతన్యం తీసుకురావడానికి పాఠశాల విద్యాశాఖ పాఠశాలల్లో ప్రవేశబెట్టిన గోడపత్రిక, పిర్యాదు పెట్టె మంచి ఫలితాలను ఇస్తున్నాయని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం ఆయన మాట్లాడుతూ బాలికలపై వేదింపులను ఆపడంలో ఇవి ఎంతో సహాయపడుతున్నాయని వారు